




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట

శనివారం 16 ఆగష్టు 2025


# అర్హులైన వారికి రేషన్ కార్డులు

- రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి  పొన్నం ప్రభాకర్
- నియోజక వర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు
- ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం
- రైతు భరోసా కింద పంట పెట్టుబడి సాయం
- రైతు రుణ మాఫీ
- సన్న వడ్లకు బోనస్
- డ్రగ్స్ రహిత సమాజాన్ని ఏర్పాటు చేయాలి



**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్.....**

79 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం రోజున పోలీస్ కమీషనర్ కార్యాలయం ఆవరణలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పతాకావిష్కరణ చేశారు.అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.రాష్ట్ర ప్రజలకు 79 వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ప్రజా పాలన ప్రభుత్వం లో అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డుల పంపిణీ చేస్తుందని మంత్రి మాట్లాడుతూ అన్నారు. రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందన్నారు. కొత్త కుటుంబ సభ్యుల పేర్ల మార్పులు చేర్పులు చేయడం జరిగిందన్నారు.నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు చొప్పున 5 లక్షల ఆర్థిక సాయం అందించడం జరుగుతుందన్నారు.ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నామని చెప్పారు.ఇప్పటి వరకు



మిగతా 2 లో..

## వాగును సందర్శించి గంగమ్మకు
# పుష్పాభిషేకం చేసిన హరీశ్ రావు



**మేజర్ న్యూస్, నంగునూరు: -**

మోయ తుమ్మెద వాగు(అక్కెనపల్లి పెద్ద వాగు)జలకళ సంతరించుకుంది. ఈ వాగుపై  నంగునూరు మండలంలో నిర్మించిన చెక్ డ్యామ్ ల మత్తడులు పరవళ్లు తొక్కుతున్నాయి. వాగు పరివాక ప్రాంతం నుంచి వరద చేరడంతో వాగు ఉధృతంగా పారుతోంది. పెద్ద వాగుపై నిర్మించిన తొమ్మిది చెక్ డ్యామ్ ల అలుగులు పారుతున్నాయి. వాగు అలుగులు పారుతుండడంతో మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు సంతోషం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన వాగును సందర్శించి గంగమ్మకు పుష్పాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ముందు చూపుతో ఉమ్మడి రాష్ట్రంలో ఈ వాగుపై చెక్ డ్యామ్ ల నిర్మాణం చేపట్టారని చెప్పారు. కేసీఆర్ స్ఫూర్తితో చెక్ డ్యాంల నిర్మాణం కొనసాగించి నంగునూరు మండలంలో ఖాతా, ఘనపురం, అక్కెనపల్లి, నంగునూరు, సిద్ధన్నపేట శివార్లలో తొమ్మిది చెక్ డ్యాంలను నిర్మించి ఉమ్మడి రాష్ట్రంలోనే ఈ ప్రాంత సాగు నీటి కొరతను తీర్చినట్లు తెలిపారు. ఈ చెక్ డ్యాంల వచ్చిన

మిగతా 2 లో..

# ఘనంగా  79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- పోలీసుల గౌరవ వందనం స్వీకరణ
- ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలపై  సమగ్ర సమాచారాన్ని వివరించిన మంత్రివర్యులు.
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు
- అభివృద్ధి సంక్షేమ పథకాలపై వివిధ స్టాల్స్ ఏర్పాటు
- ఉత్తమ సేవలందించిన అధికారులకు సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేత
- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన  మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు . వివేక్ వెంకటస్వామి



2 లో..

## సింగూరు ప్రాజెక్టు
# వరద ప్రవాహ ఉధృతి

ఏడుపాయల అమ్మవారి ఆలయ పరిసర ప్రాంతాలను పరిశీలన

వరద ప్రవాహ ఉధృతి వలన పరిసర ప్రాంత ప్రజలను అప్రమత్తం చేసిన  అధికారులు

మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి**

భారీ వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంత ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నట్లు  జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారుశుక్రవారం  పాపన్నపేట మండలం ఏడుపాయల వనదుర్గ అమ్మవారి  ఆలయ పరిసర ప్రాంతాలను సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు.  సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సింగూర్ ప్రాజెక్ట్ గేట్లు ఎత్తివేయడం వల్ల వరద ప్రవాహ ఉధృతితో ఏడుపాయల అమ్మవారి ఆలయం



మిగతా 2 లో..

## అన్ని దానాల్లో కెల్లా..
# రక్త దానం గొప్పది
## ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి

**నర్సాపూర్ సూర్య మెజర్ న్యూస్**

శుక్రవారం (నర్సాపూర్) : అన్ని దానాల కన్న రక్తదానం చాలా గొప్పదని ఎమ్మెల్యే సునితారెడ్డి అన్నారు,తన భర్త వాకిటి లక్ష్మారెడ్డి 26 వ వర్ధంతిని పురస్కరించుకుని పురస్కరించుకుని శుక్రవారం నర్సాపూర్ మున్సిపల్ పట్టణంలో ఉన్న లయన్స్ క్లబ్  ఆవరణలో ఆయన విగ్రహానికి తన కుటుంబ సభ్యులు ,లయన్స్ క్లబ్ ప్రతినిధులు, బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఆమె పూల మాల వేసి నివాళులు అర్పించారు,అనంతరం  చాముండేశ్వరి ఫంక్షన్ హాల్



మిగతా 2 లో..

# అర్హులైన వారికి రేషన్ కార్డులు

(మొదటి పేజీ తరువాయి..)

200 కోట్ల ఉచిత ప్రయాణాలు పూర్తి అయ్యాయన్నారు.9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా కింద పంట పెట్టుబడి సహాయం చేసిన ఘనత కాంగ్రెస్ కే దక్కిందన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతులకు రుణమాఫీ చేశామన్నారు.రాష్ట్ర ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యం తో రాజీవ్ ఆరోగ్య శ్రీ ని 5 లక్షల నుండి 10 లక్షలకు పెంచడం జరిగిందన్నారు.పేదల కోసం అదనపు చికిత్స లు ప్రవేశ పెట్టినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తూ దేశంలోనే తెలంగాణ ముందంజలో ఉన్నట్లు తెలిపారు.వ్యవసాయానికి ప్రాధాన్యత ఇస్తూ రైతులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు.సన్న వడ్లకు 500 బోనస్ మద్దతు ధరను ఇస్తూ రైతులను ఆదుకుంటున్నామని అన్నారు. నర్మేట వద్ద ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీనీ ఈ నెలలోనే ప్రారంభించుకోబోతున్నట్లు చెప్పారు.రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేసి అధిక ఆదాయాన్ని ఆర్జించాలని సూచించారు.సోలార్ ,బస్సులు ,ఇందిరా క్యాంటీన్ లకు యజమానులుగా మహిళలు ఉండేలా ఆర్థిక వృద్ధి చెందేలా సున్నా వడ్డీ రుణాలు అందిస్తున్నామని చెప్పారు.హరిత తెలంగాణే లక్ష్యం గా వన మహోత్సవంలో బాగంగా ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటాలని అన్నారు.గౌరవెల్లి ప్రాజెక్ట్ పూర్తి చేసే దిశగా పనులు వేగంగా కొనసాగుతున్నా యన్నారు.జిల్లాను రోడ్లు ,మౌలిక వసతులు అన్ని రంగాల్లో అగ్రగామగా ముందుచుతామని తెలిపారు.హుస్నాబాద్ లో శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజి తరగతులు ప్రారంబి చుకోవడం జరిగిందన్నారు.త్వరలో హుస్నాబాద్ కేంద్రంగా కబడ్డీ అకాడమీ ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. గురుకులాల్లో మెస్ చార్జీలు పెంచడం తోపాటు నాణ్యమైన భోజనం అందిస్తున్నామని చెప్పారు.సఖి కేంద్రాలు ,చేనేత ,జౌళి కేంద్రాలు చేనేత లకు ప్రభుత్వం అండగా ఉంటూ చేనేత వస్త్రాలను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు.పట్టణ పేదకరిక నిర్మూలన ద్వారా సిద్దిపేట ,గజ్వేల్,హుస్నాబాద్ , దుబ్బాక అనేక ఉపాధి అవకాశాలు కల్పించేలా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా 40 లక్షల ఈత ,5 లక్షల తాటి మొక్కలు పెంచేలా చర్యలు తీసుకున్నామన్నారు. గ్రామాల్లో ఎవెన్యూ ప్లాంటేషన్ కు ప్రత్యేక ప్రాధాన్యత కల్పించాలన్నారు.డ్రగ్స్ రహిత సమాజాన్ని ఏర్పాటు చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఎవరైనా మత్తు బానిస అవుతుంటే 1908 కి కాల్ చేయాలన్నారు.తెలంగాణ అన్ని రంగాల్లో ముందుండేల ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హైమావతి,పోలీస్ కమీషనర్ అనురాధ,అడిషనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్ తో పాటు పాల్గొన్నారు.

## వాగును సందర్శించి గంగమ్మకు పుష్పాభిషేకం చేసిన హరీశ్ రావు

(మొదటి పేజీ తరువాయి..)

సత్ఫలితాలతో తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టుకు రూపకల్పన చేసి తెలంగాణ సాగు నీటి కష్టాలను తీర్చారని చెప్పారు. నేడు కాళేశ్వరం ఫలితంతో తెలంగాణ సస్యశ్యామలం కావడం సంతృప్తి కలిగిస్తోందని ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం అక్కెనపల్లి గ్రామంలో దుర్గమ్మ దేవాలయ అభివృద్ధికి రూ.12లక్షల మంజూరు ఉత్తర్వులను గ్రామస్తులకు అందజేశారు. గట్లమల్యాల, సిద్ధన్నపేట గ్రామాల్లో నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## సింగూరు ప్రాజెక్టు వరద ప్రవాహ ఉధృతి

(మొదటి పేజీ తరువాయి..)

వద్దకు నీరు అధిక మొత్తంలో చేరిందని ఆలయం మూసివేయడం జరిగిందని పరిసర ప్రాంతాలను పరిశీలించి ప్రవాహ ఉధృతి బాగా ఉందని ప్రజల ఎవరిని అటువైపు వెళ్ళనీయకూడదని భద్రతపై దృష్టి సారించాలని పోలీస్ యంత్రాంగానికి సూచించడం జరిగింది అన్నారు.. వాతావరణ ప్రతికూల పరిస్థితులను ఎప్పటికప్పుడు అంచనా వేస్తున్నామని ప్రస్తుత వాతావరణం నిర్మానుష్యంగా ఉందని ఎలాంటి విపత్కర పరిస్థితులు ఎదురైన ఎదుర్కోవడానికి జిల్లా యంత్రాంగం సంసిద్ధంగా ఉందన్నారు.

# ఘనంగా 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**మేజర్ న్యూస్ ప్రతినిధి**

79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు విచ్చేసిన స్వాతంత్ర్య సమరయోధులకు, ప్రజా ప్రతినిధులకు, పురప్రముఖులకు, జిల్లా ప్రజలకు, అధికారులకు, విద్యార్థినీ, విద్యార్థులకు, పాత్రికేయులకు నా హృదయ పూర్వక స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు జాతిపిత మహాత్మా గాంధీ, జవహర్ లాల్ నెహ్రూ, సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్, సర్దార్ వల్లభాయ్ పటేల్ నాయకత్వంలో ఎందరో మహనీయుల త్యాగాలతో దేశానికి స్వాతంత్ర్యం సాధించుకున్నాం. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి అధ్వర్యములో రూపొందించ బడిన రాజ్యాంగం మన దేశాన్ని ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచేలా చేసింది. మన ఆకాంక్షలను అర్థం చేసుకొని, మన సమస్యలను పరిష్కరించే ప్రజాస్వామ్య భారతదేశాన్ని రూపొందించుకున్నాం. భారత జాతి స్వేచ్ఛా వాయువులు పీల్చుకునేందుకు పోరాడిన త్యాగ ధనులందరికి ఈ సందర్భంగా జోహార్లు అర్పిస్తున్నాను. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు సైతం లెక్కచేయకుండా పోరాటాలు చేసిన తెలంగాణ వీరులకు జేజేలు పలుకుతు, ఈ పోరాటంలో తమ ప్రాణాలు త్యాగం చేసిన తెలంగాణ అమరవీరులకు ఘనమైన నివాళులు అర్పిస్తున్నాను. తెలంగాణ రాష్ట్రాన్ని భారత దేశంలోనే ప్రపంచ స్థాయిలో అగ్రస్థానంలో నిలిపేందుకు గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. ఎ. రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్ 2047 విజన్ తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి, ఆర్థిక, సామాజిక, పరిపాలన రంగాల్లో ఆదర్శవంతమైన లక్ష్యాలతో తెలంగాణ రైజింగ్ -2047 విజన్ డాక్యుమెంట్ ను రూపొందించినట్టు గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. ఎ. రేవంత్ రెడ్డి గారు ఇటీవల జరిగిన నీతి అయోగ్ సమావేశంలో వెల్లడించారు. మన మెదక్ జిల్లాలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాల సమాచారం మీ ముందు ఉంచుతున్నాను.

***రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మహాలక్ష్మి:***

మెదక్ జిల్లాలో ఇప్పటివరకు 3 కోట్ల 02 లక్షల సార్లు మహిళలు ఈ ఉచిత రవాణా సౌకర్యాన్ని వినియోగించుకున్నారు. దీని ద్వారా మహిళలకు 83 కోట్ల 50 లక్షల రూపాయల లబ్ది చేకూరింది.

***విద్యుత్ శాఖ గృహజ్యోతి:***

మెదక్ జిల్లాలో ఇప్పటివరకు 1 లక్ష 27 వేల 393 విద్యుత్ వినియోగదారులకు 200 యునిట్ల లోపు జీరో బిల్లు జారి చేయడం జరిగింది. ఈ పథకం ద్వారా ప్రభుత్వం మన జిల్లాలో ఇప్పటివరకు 65 కోట్ల 03 లక్షల సబ్సిడి అందచేసింది.

***వ్యవసాయ శాఖ రైతు భరోసా:***

వానాకాలం 2025 సంవత్సరమునకు గాను మొత్తం 2,62,043 రైతుల ఖాతాల్లో 220 కోట్ల 84 లక్షల రూపాయలు అందజేయడం జరిగింది.

***రైతు రుణమాఫీ:***

మెదక్ జిల్లాలో రైతు రుణమాఫీ పథకం ద్వారా ఇప్పటి వరకు మొత్తం 87 వేల 491 మంది రైతన్నలకు 645 కోట్ల 41 లక్షల రూపాయల రుణమాఫీ చేయడం జరిగింది.

***వైద్య మరియు ఆరోగ్య శాఖరాజీవ్ ఆరోగ్యశ్రీ:***

రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య పరిమితిని 5 లక్షల రూపాయల నుంచి 10 లక్షల రూపాయలకు పెంచి అమలు చేస్తున్నాము. ఈ పథకం ద్వారా మెదక్ జిల్లాలో 18 వేల 626 మంది పేదలు చికిత్సలు పొందగలిగారు, అందుకు గాను ప్రభుత్వం 49 కోట్ల 71 లక్షల రూపాయలు ఖర్చు చేసింది.

జిల్లాలో కొత్త మెడికల్ కాలేజి మరియు నర్సింగ్ కాలేజిలను ప్రారంభించడం జరిగింది. కొత్త మెడికల్ కాలేజి బిల్డింగ్ కొరకు 180 కోట్ల రూపాయలు మరియు నర్సింగ్ కాలేజీ బిల్డింగ్ కొరకు 26 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగింది.

***పౌర సరఫరా శాఖ:500 రూపాయలకే వంట గ్యాస్:***

ఈ పథకం ద్వారా మెదక్ జిల్లాలో ఇప్పటివరకు 1 లక్ష 26 వేల 796 మంది వినియోగదారులకు 4 లక్షల 68 వేల 195 గ్యాస్ సిలిండర్లు 500 రూపాయలకే పంపిణీ చేయడం జరిగింది. దీనికి గాను ప్రభుత్వం 13 కోట్ల 18 లక్షల రూపాయల సబ్సిడీ అందించింది. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా జిల్లాలో 2 లక్షల 16 వేల 716 కుటుంబాలకు చౌక ధర దుకాణాల ద్వారా జూన్ 2025 నుండి ఇప్పటి వరకు మూడు నెలలకు సరిపడే 13 వేల 923 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం ఉచితంగా ఒకే సారి పంపిణి చేయడంజిల్లాలో 9964 కొత్త రేషన్ కార్డులు మంజురు చేయడం జరిగింది. యాసంగి 2024-25 సీజన్లో జిల్లాలోని రైతులందరికీ నిర్దేశించిన మద్దతు ధర కల్పించుటకై, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి 3 లక్షల 19 వేల 144 మెట్రిక్ టన్నుల వరి ధాన్యంను 80 వేల 873 మంది రైతుల నుండి కొనుగోలు చేసి ఇప్పటివరకు 740 కోట్ల 42 లక్షల రూపాయలు చెల్లించడం జరిగింది. 14,994 మంది రైతుల నుండి 62,747 మెట్రిక్ టన్నుల సన్న ధాన్యం సేకరించటం జరిగింది. వీరికి క్వింటాలుకు 500 రూపాయల బోనస్ చొప్పున మొత్తం 31 కోట్ల 37 లక్షల రూపాయలు రైతుల ఖాతాలో త్వరలోనే జమ చేయడం జరుగుతుంది.

***విద్యా శాఖ:***

మెదక్ జిల్లాలోని 74 వేల 265 విద్యార్థులకు రెండు జతల ఏక రూప దుస్తులను మరియు పాఠ్య పుస్తకాలను, వర్కుబుక్లు మరియు నోట్ బుక్లు ఉచితంగా ఇవ్వడం జరిగింది. ఈ సంవత్సరం నుండి 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు గల 32 వేల 773 విద్యార్థులకు కూడా నోట్ బుక్లు ఉచితంగా పంపిణీ చేయడం జరిగినది. అన్ని రెసిడెన్షియల్ పాఠశాలలో మరియు హాస్టల్ లలో డైట్ చార్జీలు పెంచి నాణ్యమైన పోషకాలతో కూడిన భోజనం అందిస్తున్నాము.ప్రభుత్వ జూనియర్ కాలేజీల మరమత్తుల కొరకు 3 కోట్ల 26 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. జిల్లాలో కొత్తగా 200 కోట్ల రూపాయలలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ స్కూల్ కాంప్లెక్స్ మంజూరు చేయడం జరిగింది.

***గృహ నిర్మాణ శాఖఇందిరమ్మ ఇండ్లు :***

మెదక్ జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా మొదటి విడతలో 456 కోట్ల 25 లక్షల వ్యయంతో 9 వేల 125 ఇండ్లు మంజూరు కాగా ఇందులో అత్యధికమైన ఇండ్ల నిర్మాణ పనులు వివిధ దశలలో కలవు మరియు ఇండ్ల నిర్మాణ ప్రగతిని బట్టి ఇప్పటి వరకు 1302 లబ్దిదారులకు 13 కోట్ల 42 లక్షల రూపాయలను వారి ఖాతాలలో జమ చేయడం జరిగింది.

రెవిన్యూ శాఖ భూభారతి చట్టం :కొత్త భూభారతి చట్టాన్ని పకడ్బందీగా అమలుపరచడానికి ప్రతి రెవిన్యూ గ్రామంలో ప్రజల వద్దకే వెళ్లి రెవిన్యూ సదస్సులు నిర్వహించి 37,817 వేల అర్జీలు సేకరించడం జరిగింది. ఈ అర్జీలను చట్టప్రకారం విచారణ చేసి అతి త్వరలో పరిష్కరించబోతున్నాము.

***అటవీ శాఖ:***

జిల్లాలో వనమహోత్సవం కార్యక్రమం ద్వారా ఈ సంవత్సరం 37 లక్షల మొక్కలు నాటుట లక్ష్యం కాగా ఇప్పటి వరకు 23 లక్షల 24 వేల మొక్కలు నాటడం జరిగింది.

***జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ***

ఇందిరా మహిళా శక్తి భవనానికి 5 కోట్ల రూపాయలు కేటాయించి పనులు ప్రారంభించడం జరిగింది. ఇందిరా మహిళ శక్తి పథకం ద్వారా గడచిన ఆర్థిక సంవత్సరంలో బ్యాంకు లింకేజీ ద్వారా 110.53 కోట్ల రూపాయలతో 7758 మహి సభ్యులకు చిన్న తరహా వ్యాపారాలు పెట్టించి వారి ఆర్థిక ప్రగతికి తోడ్పడడం. జరిగింది. వడ్డీ లేని రుణాల కింద 10 వేల 574 మహిళ సంఘాలకు 21.69 కోట్ల రూపాయల వడ్డీ రాయితీ మంజూరి చేయడం జరిగింది.

***పంచాయతీ రాజ్ శాఖ***

ఏడుపాయల వనదుర్గ అమ్మవారి పరిసరాల అభివృద్ధి కొరకు 35 కోట్ల రూపాయల వ్యయంతో పనులు ప్రారంభించడం జరిగింది.మెదక్ చర్చి పరిసరాల అభివృద్ధి కొరకు 29 కోట్ల 18 లక్షల రూపాయలు మంజూరు చేసి పనులు ప్రారంబించడం జరిగింది.

***పోలీస్ శాఖ***

శాంతిభద్రతల పరిరక్షణలో, నేరాలు నిరోధించడంలో, రహదారుల ప్రమాదాల నివారణలో, మత్తు పదార్థాల మరియు సైబర్ నేరాల నియంత్రణ కొరకు కృషి చేస్తున్న పోలీస్ యంత్రాంగానికి నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లి విజయవంతం చేస్తున్న అధికారులకు, ఉద్యోగులకు అభినందనలు జిల్లాను అన్ని రంగాలలో మొదటి స్థానంలో నిలుపుటలో ప్రజలు, ఉద్యోగులు, ప్రతి ఒక్కరు పనిచేయాలనీ విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ సందర్భంగా ఇక్కడకు విచ్చేసిన ప్రజాప్రతినిధులకు, అధికారులకు, సిబ్బందికి, మీడియా ప్రతినిధులకు, ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో లిపాల్గొన్న మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు,జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఎస్పీ డివి శ్రీనివాసరావు,అదనపు కలెక్టర్ నగేష్, ఆర్డీవో రమాదేవి డిఆర్ఓ భుజంగరావు, వివిధ శాఖలకి చెందిన జిల్లా స్థాయి అధికారులు, వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## అన్ని దానాల్లో కెల్లా.. రక్త దానం గొప్పది

(మొదటి పేజీ తరువాయి..)

లో లక్ష్మారెడ్డి చారిటేబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా ఎమ్మెల్యే సునితారెడ్డి పాల్గొని రక్తం ఇచ్చారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని దానాల కన్నా రక్తదానం గొప్పదని అత్యవసర సమయంలో ప్రాణాలు కాపాడే అవకాశం ఉంటుందని అన్నారు, ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా రక్తం సేకరించగా ..216 మంది రక్త దానం చేశారు, ఈ కార్యక్రమంలో వాకిటి శ్రీనివాస్ రెడ్డి,శశిధర్ రెడ్డి, దొంతి రెడ్డి సంతోష్ రెడ్డి,శ్రీనాథ్ రెడ్డి లు బీఆర్ ఎస్ శ్రేణులు పట్టణ బల్దియా మాజీ అధ్యక్షులు అశోక్ గౌడ్,మాజీ ఉపాధ్యక్షులు నయీం ఉద్దీన్, సత్యం గౌడ్ నియోజకవర్గ స్థాయి ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు పాల్గొన్నారు .

# ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు

## పాల్గొన్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఎంపీ సురేష్ కుమార్ శెట్కర్



**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**

నారాయణాఖేడ్ మున్సిపల్ పట్టణంలోని పలు కార్యాలయాలలో పట్టణంలోని పలు ప్రాంతాలలో 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొని ప్రతి సంవత్సరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించి స్వతంత్ర వేడుకలు జీవన్ ఫంక్షన్ హాల్ లో పాల్గొన్న జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కర్ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ ముందుగా నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రజలకు 79వ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం మున్సిపల్ పట్టణంలోని పలు పాఠశాల యొక్క విద్యార్థులు మరియు విద్యార్థినిలు నృత్య ప్రదర్శనను ప్రదర్శించారు ఈ ప్రదర్శనలో విజేతలుగా నిలిచిన పాఠశాల యొక్క బృందానికి మరియు విద్యార్థులకు ఎమ్మెల్యే సంజీవరెడ్డి బహుమతులను ప్రధానం చేశారు పలు ప్రభుత్వ అధికారులకు ఎమ్మెల్యే సంజీవరెడ్డి కి శాలువాతో సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వారి వెంట నియోజకవర్గానికి సంబంధించిన ప్రభుత్వ ఉన్నతాధి కారులు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారూ

# ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు




**జిన్నారం మేజర్ న్యూస్:**

బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్ లో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ ప్రసాద్ రెడ్డి, ఫౌండర్ డైరెక్టర్ సతీష్ కుమార్ రెడ్డి లు పాఠశాలలో ఏర్పాటుచేసిన జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.... ఎందరో మహాత్ముల ప్రాణ త్యాగాల తో భారతదేశానికి స్వాతంత్రం వచ్చిందని కొనియాడారు. ఆ మహనీయులు సాధించిన కృషిని స్మరిస్తూ వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కోఫౌండర్ స్మిత భోగరాజు, ప్రిన్సిపల్ దాక్షాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## డా,బిఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు గ్రహీతకు ఘనంగా సన్మానం చేసిన..దుబ్బాక అర్ టి సి డిపో ఇంచార్జి కనక లక్ష్మీ

**దుబ్బాక మేజర్ న్యూస్:**

ఆర్టీసీలో తన వృత్తిని కొనసాగిస్తూ ప్రజల హక్కుల కోసం పాటుపడుతూ డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు గ్రహీతకు దుబ్బాక పట్టణానికి చెందిన ఆర్టీసీ కండక్టర్ ఆస ముత్యం ఎంపిక కావడం అభినందనీయమని దుబ్బాక ఆర్టీసీ డిపో ఇన్చార్జి కనకలక్ష్మి అన్నారు. శుక్రవారం అంబేద్కర్ నేషనల్ అవార్డ్ గ్రహీత ఆస ముత్యం కు దుబ్బాక ఆర్టీసీ డిపోలో ఆర్టీసీ డిపో ఇంచార్జ్ కనకలక్ష్మి, ఆర్టీసీ యూనియన్ సభ్యులు కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ డిపో ఇన్చార్జి కనకలక్ష్మి మాట్లాడుతూ ప్రజల హక్కుల కోసం ప్రతి ఒక్కరు పాటుపడుతూ సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని దళితులపై ఎక్కడ దాడులు జరిగిన వెంటనే స్పందించి కమిషన్ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఈ సందర్భంగా ఆసముత్యం మాట్లాడుతూ మలిదశ తొలిదశ ఉద్యమకారునిగా సెప్టెంబర్ 5న ఆంధ్రప్రదేశ్ లోని తిరుపతి లో బిఎస్ఎ సంస్థ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ చేతులమీదుగా అవార్డును అందుకోవడం జరుగుతుందని తనకు అంబేద్కర్ నేషనల్ అవార్డు రావడానికి కృషిచేసిన బిఎస్ఎ సంస్థ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ కు రాష్ట్ర కోఆర్డినేటర్ హనుమాండ్ల విష్ణు కు అవార్డు సెలక్షన్ కమిటీ మెంబర్ కుంభాల రవీందర్ కు కృతజ్ఞతలు తెలిపారు.



## అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని బీజేపీ శ్రేణుల డిమాండ్

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**



రాయికోడ్ గ్రామానికి సంబంధించిన సమస్యలు, వివిధ కార్యక్రమాలు, గ్రామ విశేషాలు తెలియడం కొరకు గత సంవత్సరం "రాయికోడ్" పేరుతో గ్రూప్ క్రియేట్ చేసి గ్రామానికి చెందిన వారిని అందులో యాడ్ చేశారు, ఈ సందర్భంగా గురువారం గ్రూప్ లో స్వాతంత్ర్యంకు సంబంధించి సంభాషణ జరుగుతున్న సమయంలో ఒక వ్యక్తి పరోక్షంగా ప్రధాని నరేంద్ర మోడీ పై, ప్రత్యక్షంగా బీజేపీ పై అసభ్య పదజాలంతో అనుచిత వ్యాఖ్యలతో మెస్సేజ్ చేశాడు, ఈ సంఘటనతో ఆ మెసేజ్ చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని మండలాధ్యక్షుడు నాగరాజు, పార్టీ శ్రేణులు పోలీసులకు పిర్యాదు చేశారు, సానుకూలంగా స్పందించిన ఎస్సై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.


## పేదల ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం పెద్దపీట..

**దుబ్బాక మేజర్ న్యూస్:**

పేదల ఆరోగ్య సంరక్షణకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. దౌల్తాబాద్ మండలం సంబంధించిన 8 మంది లబ్ధిదారులకు 3 లక్షల 73 వేల రూపాయల చెక్కులను రాయపోల్ మండల సంబంధించిన ఇద్దరి లబ్ధిదారులకు 73 వేల 500 రూపాయలు మొత్తం 4 లక్షల 46 వేల వేల 500 రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి. మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని రకాల వైద్య సదుపాయాలు కల్పిస్తుందని తెలిపారు. పేదలకు కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకుంటే సీఎంఆర్ఎఫ్ ద్వారా తగిన విధంగా ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ రాయపోల్ మండలల కాంగ్రెస్ పార్టీ నాయకులు సీనియర్ నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలకు.. అధికారుల సత్కారం....!

### 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా.... మెదక్ డిపిఆర్ఓ రాజుకు "ఉత్తమ అవార్డు"



**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి**

మెదక్ జిల్లా పౌర సంబందాల శాఖ అధికారి (డిపిఆర్ఓ) రామచంద్ర రాజు కు జిల్లా ఉత్తమ అధికారిగా ఎంపికయ్యారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మెదక్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన వేడుకల్లో రాష్ట్ర కార్మిక, ఉపాధి, శిక్షణ, పరిశ్రమలు, గనులు, భూగర్భ మరియు ఉమ్మడి జిల్లా ఇన్చార్జ్ మంత్రివర్యులు . వివేక్ వెంకటస్వామి చేతుల మీదుగా ప్రశంసా పత్రాని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తమ అధికారిగా ఎంపిక చేసి నాపై ఎంతో నమ్మకం ఉంచిన అధికారులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఆయన ప్రశంసా పత్రం అందజేయడం పట్ల కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ మెంచు నగేష్ లకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్

మండల కేంద్రమైన రాయికోడ్ లో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం నాడు ఛత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో శివాజీ చౌక్ వద్ద,వాల్మీకి మందిరం వద్ద పిల్లలు, పెద్దలు, యువకులు స్వాతంత్రం కోసం పోరాడిన మహానుభావుల చిత్రపటాలకు పూజా కార్యక్రమాలు నిర్వహించి జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించడం జరిగింది.

**త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసిన అధికారులు**



దుబ్బాక మేజర్ న్యూస్:

ఎందరో మహానుభావుల త్యాగ ఫలితం మే 79వ స్వాతంత్ర దినోత్సవ జరుపుకుంటున్నామని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు.సందర్భంగా దుబ్బాక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరించారు.దుబ్బాక మున్సిపాలిటీ కార్యలయం వద్ద కళ్యాణ రమేష్ కుమార్. గాంధీ విగ్రహం దగ్గర ఎమ్మెల్యే ప్రభుత్వ ఆసుపత్రి వద్ద డాక్టర్ హేమరాజ్ సింగ్. మున్సిపల్ కార్యాలయము మండల ప్రజా పరిషత్ కార్యలయం వద్ద ఎం పి డి ఓ భాస్కర శర్మ తహశీల్దార్ కార్యాలయం వద్ద ఎమ్మార్వో పోలీస్ స్టేషన్ వద్ద సి ఐ పాలేపు శ్రీనివాస్ చేనేత సహకార సంఘం అధ్యక్షులు జాతీయ జెండాను ఎగురవేసిన అనంతరం గౌరవ వందనం చేసిన దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి దుబ్బాక తాసిల్దార్ దుబ్బాక సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కీర్తి రాజు మున్సిపల్ కమిషనర్ కళ్యాణ రమేష్ కుమార్ ఎంపీడీవో భాస్కర శర్మ ఆస్పత్రి సూపరింటెంట్ డాక్టర్ హేమరాజ్ సింగ్. డాక్టర్లు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు ఎత్తున పాల్గొన్నారు.

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి

మెదక్ జిల్లా ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు అధ్యక్ష



కార్యదర్శుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం మెదక్ జిల్లా ప్రెస్ క్లబ్ కార్యాలయ ఆవరణలో మెదక్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు ప్రెస్ క్లబ్ బాధ్యులు విలేకరులు . మహాత్మ గాంధీ,అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు.ఈ సందర్భంగా మెదక్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దొంతి నరేష్ మాట్లాడుతూ..ఎందరో మహానుబావుల త్యాగాల ఫలితంగానే భారతదేశానికి స్వాతంత్రం వచ్చిందన్నారు. దేశానికి త్యాగమూర్తుల చేసిన సేవలు, త్యాగాలు మరువలేనివన్నారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా ప్రజలందరికీ స్వాతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా విలేకరులు పాల్గొన్నారు.

మద్దూర్/మేజర్ న్యూస్....

మద్దూర్ దూల్మిట్ట మండల కేంద్రాలతో పాటు మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలలో గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవ ని పురస్కరించుకొని వివిధ



శాఖల అధికారులు వివిధ పార్టీల నాయకులు జాతీయ జెండాను ఎగరవేసి స్వాతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మద్దూర్ తహసిల్దార్ కార్యాలయంలో మహమ్మద్ అబ్దుల్ గఫూర్ రహీం, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సోమిశెట్టి రామ్మోహన్, పోలీస్ స్టేషన్లో ఎస్సై షేక్ మహబూబ్ అలీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి నీ డాక్టర్ రజిత, దూల్మిట్ట తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ సింహాచలం మధుసూదన్, మద్దూర్ దూల్మిట్ట పశు వైద్య కార్యాలయం లో డాక్టర్ హరికిషన్, డాక్టర్ సాజిద్, విద్యుత్ కార్యాలయాల్లో ఏఈలు అశోక్, రాజులు, విద్యాశాఖ కార్యాలయంలో వరదరాజు, ఐకెపి కార్యాలయంలో ఐకెపి అధ్యక్షురాలు ఎస్సీ హాస్టల్లో వార్డెన్ చక్రధర్, మద్దూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎంపీ గద్ద వెంకటేశ్వర్లు, వ్యవసాయ శాఖ కార్యాలయంలో వ్యవసాయ శాఖ అధికారులు, మద్దూరు మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను మండల అధ్యక్షులు మేక సంతోష్ కుమార్, బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జాతీయ జెండాను మండల అధ్యక్షులు మోకు ఉదయ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జాతీయ జెండాను మండల అధ్యక్షులు మేక మల్లేశం, వివిధ పాఠశాలలు కళాశాలలో ప్రిన్సిపల్ లు, ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాలు ఎగురవేసి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు గ్రామ పంచాయతీ కార్యదర్శులు వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# చదువుకున్న బడిలో సేవ చేయడం ఆనందదాయకం

దుబ్బాక మేజర్ న్యూస్:

దుబ్బాక నియోజక వర్గములోని అక్బర్ పేట భూ%శీ%పల్లి మండల పరిధిలోని వీరారెడ్డి పల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలనుని ర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల విద్యాధికారి దోమకొండ అంజయ్య చేతుల మీదుగా గ్రామానికి చెందిన శ్రీరామ్ యూత్ అసోసియేషన్ వారు పాఠశాల కు 25000/రూపాయల విలువ గల 43 ఇంచుల టీవీ ని అందజేశారు. ఆర్మీ లో పని చేస్తున్న నక్క స్వామి గౌడ్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం నిమిత్తం ప్లేట్లు గ్లాసులు అందజేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎం ఈ ఓ మాట్లాడుతూ ఉన్న ఊరు చదువుకున్న బడిలో చిన్నారులకు సేవ చేయడం ఆనందదాయకం అన్నారు.ఇదే స్ఫూర్తితో ప్రముఖులు విద్యాభిమానులు ప్రభుత్వ బడిని బలోపేతం చేసేందుకు సహకరించి విద్యార్థుల సంఖ్యను పెంచాలని కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుమారస్వామి మాట్లాడుతూ గతంలో పాఠశాలలో విద్యార్థుల సంఖ్య 120 ఉన్నప్పటికీ గ్రామంలో రెండు ప్రైవేట్ పాఠశాలలు ఉండడం వల్ల ప్రతి ఒక్కరు అక్కడికే మొగ్గు చూపడం వల్ల ప్రభుత్వ పాఠశాలలో కేవలం నేడు 35 సంఖ్యకు పడిపోవడం బాధాకరమని,వచ్చే విద్యా సంవత్సరం వరకు రెట్టింపు చేసే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేసి పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించాలని కోరారు. దయ చేసి పిల్లలను ప్రైవేట్ కు పంపి డబ్బులు వృధా చేసుకోకుండా ప్రభుత్వ బడికి పంపించే విధంగా తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. అనంతరం ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు కానిస్టేబుల్ బట్టికాడి స్వామి గౌడ్ అందజేసిన బహుమతులు వారి తండ్రి అంజగౌడ్ ఏం ఈ ఓ ద్వారా అంద జేయడం జరిగిందనితెలిపారు.ఈ సందర్భంగా దాతలను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్కరించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బా బా బాలమల్లేశం,పాఠశాల కమిటీ చైర్మన్ బాలమణి,శ్రీ రామ్ యూత్ అధ్యక్షులు శివ, సభ్యులు, గ్రామ నాయకులు నర్సింహా రెడ్డి, మహిళా సంఘాల నాయకులు,ఉపాధ్యాయులు రవీందర్ రెడ్డి,కవిత, రేణుమనస లు పాల్గొన్నారు.



# మంత్రి చేతుల మీదగా అవార్డు అందుకున్న స్విమ్మర్ అబ్దుర్ రెహమాన్

సంగారెడ్డి మేజర్ న్యూస్.



యువ స్విమ్మర్ ముహమ్మద్ అబ్దుర్ రెహమాన్ సిద్ధిఖ్ స్విమ్మింగ్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు సంగారెడ్డి పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనరసింహా, టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య , జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. కృషి, పట్టుదల, స్విమ్మింగ్ పట్ల అంకితభావాన్ని ప్రశంసిస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ, జాతీయస్థాయిలో జిల్లాకు మంచి పేరు తేవాలని తెలుపుతూ శుభాకాంక్షలు తెలియజేసిన డివైఎస్ఓ ఖాసిం బేగ్, స్విమ్మింగ్ కోచ్ శేషు కుమార్, అసిస్టెంట్ కోచ్ శివ, డి ఎస్ ఏ సిబ్బంది అభినవ్, దీపిక, పవన్ కుమార్, స్విమ్మింగ్ పూల్ సిబ్బంది పవన్ చౌహాన్, కృష్ణ ఉన్నారు.

# జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



నారాయణఖేడ్ మేజర్ న్యూస్

నారాయణఖేడ్ నియోజకవర్గం భారత రాష్ట్ర సమితి కార్యాలయంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల పోరాట బలం అమర వీరుల త్యాగఫలం బ్రిటిష్ పాలకులపై తిరుగులేని విజయం మన స్వాతంత్ర్య దినోత్సవం సామ్రాజ్యవాదుల సంకెళ్ళు తెంచుకుని భరతజాతి విముక్తి పొందిన చరిత్రాత్మకమైన రోజు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు యువ నాయకులు సోషల్ మీడియా వారియర్స్ అభిమానులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి

దుబ్బాక మేజర్ న్యూస్:

ఎందరో మహానుభావుల త్యాగ ఫలితం మే మనం జరుపుకుంటున్న 79 వ స్వాతంత్ర దినోత్సవ మని కాంగ్రెస్ పార్టీ దుబ్బాక ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయసాధన కోసం ప్రతి ఒక్కరం పునరంకితం కావాలని ఆకాంక్షిస్తూ ప్రజలందరికీ 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# నీతి నిజాయితీగా సేవలు అందిస్తాం

## పోలీస్ కమీషనర్ అనురాధ



**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్......**
జిల్లా ప్రజలకు పోలీస్ కమీషనర్ అనురాధ 79 వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో శుక్రవారం రోజున పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ భారతదేశమంతటా ఆనందంగా జరుపుకుంటున్న స్వాతంత్ర్య దినోత్సవానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని అన్నారు. అందమైన ప్రశాంతమైన జీవితాన్ని ఇవ్వడానికి ఎంతో మంది త్యాగధనుల పుణ్యఫలం స్వాతంత్ర్య సమరయోధుల ప్రాణత్యాగం వలన స్వాతంత్ర్యం సిద్ధించిందని అన్నారు. స్వాతంత్ర్య వచ్చిన స్వయం పాలనలో దేశం ఎంతో అభివృద్ధి చెందిందని పోలీసులు కూడా ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ నీతి నిజాయితీగా సేవలు అందిస్తామని తెలిపారు. పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పోలీసులు నిరంతరం శాంతిభద్రతలు కాపాడటంలో ఎంతో శ్రమించి ప్రజల ధన, మాన ప్రాణాలను కాపాడటం లో తమ ప్రాణాలను పణంగా పెట్టి ఎందరో వీర జవాన్లు ఉగ్రవాదులు, తీవ్రవాదులు మరియు ఇతర సంఘ విద్రోహ శక్తులతో పోరాడి వారి ప్రాణాలను త్యాగం చేసినట్లు చెప్పారు. మీకు మేమున్నామని పోలీసులు భరోసా ఇస్తూ, సిద్ధిపేట పోలీసులు ప్రదర్శి%శీ%చిన కవాతు పలువురిని ఆకట్టుకున్నట్లు తెలిపారు.
సిద్దిపేట రిజర్వ్ ఇన్స్పెక్టర్ కార్తీక్ నేతృత్వంలో చక్కని క్రమశిక్షణతో అడుగులలో అడుగులు వేస్తూ చేతులను చక్కగా ఊపుతూ వారి బుజ బలాన్ని ప్రదర్శించినారనీ అన్నారు. తెలంగాణ పోలీసులు దేశంలోనే అత్యున్నత ఆధునిక సాంకేతికతను ఉపయోగిస్తున్న పోలీస్ వ్యవస్థగా పేరు పొందిదన్నారు. పోలీసు కమిషనర్ ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లాలో ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేపట్టి ప్రజల ఆదరాభిమానాలు చూరగొనడం జరుగుతుందన్నారు. ప్రతి గ్రామానికి గ్రామ పోలీస్ అధికారిని కేటాయించి పరిష్కరించదగిన చిన్న చిన్న సమస్యలను గుర్తించి గ్రామములోనే ప్రజల సహకారంతో పరిష్కరిస్తున్నారని అన్నారు.

**ఆకట్టుకున్న పోలీస్ స్టాల్**

మంత్రి పొన్నం ప్రభాకర్ స్వయంగా యాంటీ డ్రగ్స్ వ్యతిరేకంగా సెల్ఫీ దిగారు, డ్రంక్ అండ్ డ్రైవ్ మిషన్ ని పరిశీలించారు. షీటీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. షీ టీమ్ ఫిర్యాదుల బాక్స్ జిల్లా మొత్తం ఏర్పాటు చేయాలని సూచించారు.
తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా పోలీసు అధికారులు, సిబ్బంది ప్రశంసా పత్రాలు అందుకున్నారు.

**ప్రశంసా పత్రాలు అందుకున్నా వారి వివరాలు......**

సిహెచ్. విద్యాసాగర్ త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ , సిహెచ్. రమేష్ టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్,ఈ. కిరణ్ ఎస్బి ఇన్స్పెక్టర్ ,ఎస్ కే లతీఫ్ సిఐ తొగుట, యం. శ్రీను సిఐ సిద్దిపేట రూరల్ , పి. శ్రీధర్ గౌడ్ ఇన్స్పెక్టర్ ఐటీ సెల్ , పి. మల్లేష్ గౌడ్ ఇన్స్పెక్టర్ కంట్రోల్ రూమ్ , బి. పూర్ణచందర్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ , పి. శ్రీనివాస్ ఎస్ఐ కుకునూరుపల్లి ,ఎల్. రాజు ఎస్ఐ కొమరవెల్లి, జి. పద్మారావు ఏఎస్ఐ ఎస్బి ,సయ్యద్ ఖాజా హెడ్ కానిస్టేబుల్ జగదేవపూర్ పిఎస్ , బి యాదయ్య హెడ్ కానిస్టేబుల్ సిసిఎస్ సిద్దిపేట్ , ఏ భాగ్య సిసిఆర్బి సిద్దిపేట్ ,కే. మల్లికార్జున్ ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ ,యం. శ్రీనివాస్ కానిస్టేబుల్ త్రీ టౌన్ ,కే. బాబు కానిస్టేబుల్ త్రీ టౌన్ , యస్. రవి కానిస్టేబుల్ రాజగోపాలపేట , వి. రాంజీ కానిస్టేబుల్ దుబ్బాక , పి. రాజిరెడ్డి కానిస్టేబుల్ దుబ్బాక ,ఎస్. రమేష్ కానిస్టేబుల్ కుకునూరుపల్లి ,యం. నరేందర్ కానిస్టేబుల్ గజ్వేల్ , పి అనిల్ కానిస్టేబుల్ హుస్నాబాద్ ,బి కుమార్ కానిస్టేబుల్ హుస్నాబాద్ ,కే రమేష్ కానిస్టేబుల్ కొమరవెల్లి,టీ కరుణాకర్ కానిస్టేబుల్ కొమరవెల్లి ,పి ప్రకాష్ కానిస్టేబుల్ మహిళా పోలీస్ స్టేషన్ ,ఏ స్వామి కానిస్టేబుల్ ఎస్బి ,ఎం వెంకట్ కానిస్టేబుల్ ఎస్బి ,ఐ యాదగిరి కానిస్టేబుల్ ఎస్బిఐ ,ఎం రాజిరెడ్డి కానిస్టేబుల్ ఐటీ సెల్ , కోల రాజు కానిస్టేబుల్ ట్రాఫిక్ , వి విష్ణు జూనియర్ అసిస్టెంట్ సిపిఓ , పి ఆనంద్ కుమార్ రికార్డ్ అసిస్టెంట్ సిపిఓ ,వి శ్రీకాంత్ ఏఏఓ ఇంటలిజెన్స్ , బి ప్రశాంతి ఏఆర్ మహిళ కానిస్టేబుల్ , పి నరేష్ ఏఆర్ కానిస్టేబుల్ ,ఎం సతీష్ హెూంగార్డ్ సిఎస్బి, ఎం స్వప్న మహిళా హెూంగార్డు అక్కన్నపేట పిఎస్ ,ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, సిద్దిపేట ఏసిపి రవీందర్ రెడ్డి, ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్, టాస్క్ ఫోర్స్ ఏసిపి రవీందర్, ఇన్స్పెక్టర్లు వాసుదేవరావు, ఉపేందర్, విద్యాసాగర్, ప్రవీణ్ కుమార్,రమేష్, శ్రీధర్, సీఐలు లతీఫ్, శీను, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, మరియు పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# రెపరేపలాడిన మువ్వన్నెల జాతీయ జెండా

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**
మండల కేంద్రమైన రాయికోడ్ తో పాటు శుక్రవారం నాడు 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది, తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ ఆశాజ్యోతి, మండల ప్రజాపరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీఓ మసూద్ షరీఫ్,మండల వనరుల కేంద్రంలో ఎంఈఓ మణయ్య,పోలీస్ స్టేషన్లో ఎస్సై చైతన్య కిరణ్,ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ నిఖిల,విద్యుత్ ఉపకేంద్రం వద్ద ఏఈ మోహన్,మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్ సుధాకర్ రెడ్డి,ఐకేపీ వద్ద ఏపీఎం బాలకృష్ణ,పశు దవాఖాన వద్ద డాక్టర్ పాండ్యన్,గ్రంథాలయం వద్ద అధికారి పులమ్మ,పోస్ట్ ఆఫీసు వద్ద సంగమేశ్వర్ పాటిల్,రైతువేదికల వద్ద ఏఈవో లు,అన్ని గ్రామాల పంచాయతీ కార్యాలయాల వద్ద పంచాయతీ కార్యదర్శులు,ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలలో కరస్పాండెంట్ లు,ప్రధానోపాధ్యాయులు,ప్రిన్సిపాల్ లు,హాస్టల్ ల వద్ద వార్డెన్ లు,అంగన్వాడీ కేంద్రాలలో టీచర్లు,తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు మరియు వివిధ యూత్ సభ్యులు స్వాతంత్రం కోసం పోరాడిన మహానుభావుల చిత్రపటాలకు పూజాకార్యక్రమాలు నిర్వహించి జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని అలపించారు,ఆయా పాఠశాలలలో విద్యార్థులు నృత్యాలు,పాటలు,ఉపన్యాసాలు,పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు, ఆటపాటలలో సాంస్కృతిక కార్యక్రమాలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేయడం జరిగింది



## విద్యార్థి విద్యార్థినీలకు దుస్తులు పంపిణీ

**నర్సాపూర్ సూర్యా మేజర్ న్యూస్**



79 వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా నర్సాపూర్ మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాల బ్రాహ్మణపల్లి లో విద్యార్థిని,విద్యార్థులకు వైట్ దుస్తులు, వైట్ షూ లను శుక్రవారం నాడు బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ కుమారుడు దంపతులు మౌనిక ఆనంద్ కుమార్ యాదవ్ లో ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాంబాబు మల్లయ్య శంకర్రావు యోగేశ్వరరావు సి ఆర్ పి రాధాగోపాల్ యువకులు నర్సింలు కొండలు లావణ్య శ్రీనివాస్ గౌడ్ మల్లేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## పేదింటి పెళ్లికి సామాగ్రిని అందజేసిన రెడ్డిపల్లి ఉపసర్పంచ్

**నర్సాపూర్ సూర్యా మేజర్ న్యూస్**

నర్సాపూర్ మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన పోచమ్మ కూతురు వివాహానికి శుక్రవారం నాడు మాజీ ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షుడు అశోక్ గౌడ్ సామాగ్రిని బెడ్ మంచాలను తన వంతు సహకారం చేశారు అంతకుముందు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ పోచమ్మ కూతురు వివాహానికి పుస్తెమెట్టలను అందజేశారు ఈ కార్యక్రమంలో భరత్ గౌడ్ మహేష్ గౌడ్ అంజి శేఖర్ ఎర్ర శేఖర్ నాయిని చంద్రశేఖర్ విష్ణు ఎర్ర అంజి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాల ప్రతిభకు బహుమతి

**కొండాపూర్ మేజర్ న్యూస్**



కొండాపూర్ మండలంలోని గంగారం జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్ 2024 బి 2025 బ్యాచ్ 10వ తరగతి ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన ఇద్దరు ప్రతిభావంతులైన విద్యార్థులకు స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మాజీ సర్పంచ్, బిఆర్ఎస్ యువనేత శివన్నగూడెం వినోద్ నాయక్ 5000 చొప్పున, మొత్తం రూ.10,000 నగదు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కూడా అద్భుత ఫలితాలు సాధిస్తున్నారని, వారికి చేయూతనిస్తే ఇంకా గొప్ప విజయాలు సాధించగలరని అన్నారు. విద్యార్థులు చదువులో పోటీ భావనతో ముందుకు సాగి, గ్రామానికి, కుటుంబానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు.

## ఎస్ఐకి ఉత్తమ అవార్డు

**మెదక్ మేజర్ న్యూస్**

పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కు ఉత్తమ అవార్డు లభించింది. స్వతంత్ర దినోత్సవం పురస్కరించుకొని విధి నిర్వహణలో అంకితభావం, ప్రజలతో మోమేకమై ,శాంతి భద్రతలను పర్యవేక్షించడం, వివిధ రకాల కేసులు చేదించడంతోపాటు తదితర అంశాలను పరిజ్ఞానంలోకి తీసుకొని పోలీసు ఉన్నత అధికారులు ఆయనను అవార్డుకి ఎంపిక చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం మెదక్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో జరిగిన పంద్రాగస్టు వేడుకల్లో రాష్ట్ర కార్మిక ,ఉపాధి, మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి చేతుల మీదుగా ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ అందుకున్నారు.



# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**కంది, ఆగస్టు 15 :మేజర్ న్యూస్.**

భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జండావందన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ం "స్వాతంత్రం కోసం పోరాడిన మహనీయులను స్మరించుకోవాలి. వారి స్ఫూర్తితో ప్రతి పౌరుడు దేశ అభివృద్ధికి కృషి చేయాలి" అని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ గతంలో ఐదవ స్థానంలో ఉండగా, ప్రస్తుతం మూడో స్థానానికి చేరుకుందని, త్వరలోనే ఆర్థికంగా ప్రపంచంలోనే అగ్రస్థానాన్ని సాధిస్తుందని చెప్పారు. ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వెంకట నరసింహారెడ్డి, పోచారం రాములు, రాజశేఖర్ రెడ్డి, మాణిక్ రావు, శంషాబాద్ రాజు, కసిని వాసు, దోమల విజయ్‌కుమార్, డాక్టర్ రాజు గౌడ్, ఎల్లయ్య, శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్, హర్షవర్ధన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, సందీప్, పవన్, రవిశంకర్, రాజు రాథోడ్, నూతన జిల్లా కమిటీ సభ్యులు, పట్టణ మరియు మండల అధ్యక్షులు పాల్గొన్నారు.

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

సదాశివపేట లోని ఎమ్మార్వో ఆఫీస్ లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి



ఎమ్మార్వో సరస్వతి జెండా ఆవిష్కరించి అందరికి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆఫీస్ సిబ్బంది ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**



సదాశివపేట పట్టణ పోలీస్ స్టేషన్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి సిఐ వెంకటేష్ జెండా ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ పట్టణంలో శాంతి భద్రతల విషయంలో కఠినంగా ఉంటామని ప్రజల శ్రేయస్సు, భద్రత తమకు ముఖ్యమని తెలిపారు.

**మున్సిపల్ కార్యాలయంలో....**

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**



కమిషనర్ ఉమాదేవి జెండా ఆవిష్కరించి సదాశివపేట ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆమె మాట్లాడుతూ పట్టణాన్ని క్లీన్ అండ్ గ్రీన్ గా ఉంచేందుకు తమ వంతు కృషి చేస్తామని ప్రజలు కూడా తమకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు

**కొండాపూర్ మేజర్ న్యూస్**



కొండాపూర్ మండల పరిధిలోని చేర్ల గోపులారం గ్రామ ప్రాథమిక పాఠశాల, ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు లక్ష్మణ్, అంగన్వాడీ టీచర్ అనసూయ మాట్లాడుతూ ం "విద్యార్థుల చదువుల అభివృద్ధి కోసం పెద్ద మనసుతో సహాయం చేసిన నెహెమ్య కుటుంబానికి కృతజ్ఞతలు" తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ సెంటర్లలో పిల్లలకు నాణ్యమైన విద్యతో పాటు పోషకాహారం అందించబడుతుందని వివరించారు. చిన్నారులు దేశభక్తి గీతాలు, నృత్యాలు, మహనీయుల ప్రసం గాలతో అందరినీ ఆకట్టుకున్నారు. విద్యార్థులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.




**సంగారెడ్డి శాంతినగర్, ఆగస్టు 15 :మేజర్ న్యూస్.**

స్థానిక సెయింట్ ఆంథోనీస్ హైస్కూల్‌లో 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో చైర్మన్ ఈ. సొలోమోన్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. డైరెక్టర్ ఈ. విజయ్‌కుమార్ రెడ్డి, ప్రిన్సిపాల్ ఈ. అరుణా రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ ఈ. జయబాల రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ప్రదీప్ లక్కి శెట్టి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలనం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. జాతీయ గీతాలాపనతో ప్రాంగణం మారుమ్రోగింది. చిన్నారుల స్వాగత నృత్యం, యన్.సి.సి విద్యార్థుల కవాతు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా డైరెక్టర్ ఈ. విజయ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ "మహాత్మా గాంధీ, సుభాష్ చంద్రబోస్, సర్దార్ వల్లభాయ్ పటేల్, ఝాన్సీ లక్ష్మీబాయి వంటి మహనీయుల త్యాగం వల్లే మనకు స్వాతంత్ర్యం లభించింది" అన్నారు. విద్యార్థులు దేశభక్తి గీతాలు, నృత్యాలతో సందడి చేశారు. పోటీల్లో విజయం సాధించిన వారికి బహుమతులు అందజేశారు.

# జండావందన కార్యక్రమం



**సంగారెడ్డి, ఆగస్టు 15 :**

స్థానిక కెమిస్ట్ భవన్ లో సంగారెడ్డి జిల్లా కెమిస్ట్స్ (డ్రగ్గిస్ట్స్) అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ జండావందన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి అనుముల సంతోష్‌కుమార్ అధ్యక్షత వహించి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం దేశభక్తి, సమాజ సేవ, సంఘ ఐక్యతపై పలు సూచనలు, సందేశాలు అందించారు. ఈకార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ కి. దశరథ్, కార్యదర్శి శశికాంత్ చందన్, ఖజాంచి కల్పగూరు కృష్ణ, అలాగే శివ సాయి, ఈశ్వర్, కలివేముల కృష్ణ, చంద్రమోహన్, రవీందర్, నర్సింగ్ రావు, కళ్యాణ్, అనిల్ కుమార్, శ్రీనివాస్, వీరేశం, రవిశంకర్, సాయిబాబా, శ్యామ్, గండేమల్లె రాజు, కృష్ణ యాదవ్, రఘుపతి, ఈర్ణ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

సదాశివపేటలోని శ్రీ ఆధ్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ యాజమాన్యం చేనేత సహకార సంఘం భవనంలో ఈరోజు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాజీ మున్సిపల్ చైర్మన్ శివరాజ్ పాటిల్ చింతా గోపాల్, చీల మల్లన్న అంబటి విశ్వనాథం పలువురు పుర ప్రముఖులు హాజరయ్యారు. హాస్పిటల్ వైద్యులు రవీంద్రనాథ్, అభినవ్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, భరత్, హరీష్ రెడ్డి, ఆధ్వర్యంలో రోగులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించారు. మా హాస్పిటల్ యాజమాన్యం రోగులకు వైద్య పరీక్షలకు 50 శాతం ఉచితంగా అందిస్తున్నామని రోగులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోగలరని కోరారు.



# 79 వ స్వతంత్ర భారతంలో పేదవాడికి అందని ద్రాక్షలా మిగిలిన విద్యా వైద్యం ఉపాధి సిపిఐ నేత తాజుద్దీన్

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సిపిఐ పార్టీ కార్యాలయం ముందు సిపిఐ పార్టీ మండల కార్యదర్శి పాండు గారు జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 79 వ స్వతంత్ర భారతంలో నేటికీ పేదవాడికి అందనీ ద్రాక్ష మిగిలిన విద్యా వైద్యం. ఉపాధి కేంద్రంలో రాష్ట్రంలో ఎన్ని ప్రభుత్వాలు మారినా విద్యా వైద్యం ఉపాధి కల్పనలో రెండు ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి పరాయి పాలనకు వ్యతిరేకంగా అనాడు యావత్ భారత ప్రజలు పోరాటంలో పాల్గొన్నారు బ్రిటిష్ పాల నుండి భారత్ ను విముక్తి చేశారు కానీ నేడు దేశీయ కార్పొరేట్ సంస్థల్లోచేతుల్లో దేశం బంది అయింది పైకి ఎన్ని మాటలు చెప్పున్నా నీళ్ళు నిధులు నిమాకాలు అన్ని అగ్రవర్ణాల చేతుల్లోనే ఉన్నాయి స్వాతంత్ర పొలాలు అందరికీ దక్కాలంటే దేశీయ నల్ల దొరలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోవడం చేయాల్సిన అవ సరం ఉంది అన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఎండి ముస్తఫా సాదిక్ అలీ ఏఐటీయూసీ మండల కార్యదర్శి శంకరప్ప %ఎఙూఅ%.సదాశివపేట మునిపల్లి మండల కార్యదర్శి అన్నుజ యాదవ్ గంగమ్మ బుజ్జమ్మా శివ లీలలీల లక్ష్మి పూలమ్మ బిపాషా సాదిక్ అలి హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.





# వరద ఉధృతిని పరిశీలించిన కలెక్టర్

**మెదక్ మేజర్ న్యూస్**

వరద ఉధృతిని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. వనదుర్గా ప్రాజెక్ట్ మరియు ఆలయం ముందర వరద ఉధృతిని పరిశీలించి నీటిపారుదల మరియు పోలీస్ శాఖల అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీనివాస్ గౌడ్ ఆలయ సిబ్బంది శ్యామ్ తదితరులు పాల్గొన్నారు

# 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**కొండాపూర్ మేజర్ న్యూస్**

79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు మండలంలోని ప్రతీ గ్రామంలో దేశభక్తి జ్వాలలు రగిలించాయి. తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ అశోక్, ఎంపీడీవో కార్యాలయంలో సత్తయ్య, అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజల సమక్షంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పతాకావిష్కరణతో "జైహింద్" నినాదాలు మార్మోగి ఆవరణ దేశభక్తి వాతావరణంతో నిండిపోయింది. ఈ సందర్భంగా తాసిల్దార్ అశోక్ మాట్లాడుతూ, "మన స్వేచ్ఛా సమరయోధులు త్యాగం చేసి అందించిన ఈ స్వతంత్రం కేవలం ఉత్సవం మాత్రమే కాదు ఇది మన బాధ్యత. నేటి యువత ఆ మహనీయుల స్ఫూర్తిని తమలో నింపుకొని, దేశాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలి. దేశం కోసం ప్రాణాలు అర్పించిన వీరులను ప్రతి గుండె గదిలో నిలుపుకోవాలి" అని పిలుపునిచ్చారు. మండలంలోని పాఠశాలలు, కార్యాలయాలు, గ్రామపంచాయతీలలో జాతీయ పతాక ఆవిష్కరణలు, దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఉత్సాహభరితంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ఉప తాహసిల్దార్ వినయ్. ఆర్ఐ రాజు. ఎంపీ ఓ శ్రీనివాస్. తాసిల్దార్. ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

# ప్రతిభావంతులైన విద్యార్థులకు నగదు బహుమతులు

**సంగారెడ్డి రూరల్, ఆగస్టు 15 :మేజర్ న్యూస్.**



వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘసల్వాది గ్రామ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా పట్నం మాణిక్యం ఫౌండేషన్ ఆధ్వర్యంలో, శ్రీ పట్నం రవితేజ (గ్రామ తాజా, మాజీ ఉప సర్పంచ్) సహకారంతో, 2024 ఎస్ఎస్సి లో అత్యధిక మార్కులు సాధించిన నలుగురు విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.5,000 చొప్పున మొత్తం రూ.20,000 నగదు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ు "పట్నం మాణిక్యం ఫౌండేషన్ విద్యార్థుల భవిష్యత్తు కోసం ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తోంది" అన్నారు. కార్యక్రమంలో పీఎంకే ఫౌండేషన్ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు, యువత పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

సదాశివపేట మండలం పెద్దాపూర్ గ్రామం లోని సెయింట్ పాల్ స్కూల్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పెద్దాపూర్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ జెండా ఎగరేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పిల్లల ఉజ్వల భవిష్యత్తుకై సెయింట్ పాల్ స్కూల్ యాజమాన్యం నిర్విరామంగా కృషి చేస్తుందని తెలిపారు. స్కూల్ ప్రిన్సిపాల్ ఆకుల జరోసా మేరీ మాట్లాడుతూ మా స్కూల్ యజమాన్యం కేవలం చదువుల పైనే కాకుండా పిల్లల్లో దాగున్న సృజనాత్మకతను బయటకు తీసేందుకు మా వంతు కృషి చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు,గ్రామ వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. స్కూల్ విద్యార్థుల ప్రత్యేక వేషధారణలు చూపరులను ఆకట్టుకున్నాయి.



# పేద విద్యార్థుల డిజిటల్ విద్యలో రాణించాలి

**జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్ చైర్మన్ ప్రసాద్ రెడ్డి**

**బొల్లారం అర్బన్ ప్రాథమిక పాఠశాలకు కంప్యూటర్లు బహుకరణ**



**జిన్నారం మేజర్**

న్యూస్:పేద విద్యార్థుల డిజిటల్ లెర్నింగ్కు జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్ యాజమాన్యం సంపూర్ణంగా సహకరిస్తుందని బొల్లారం జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్ చైర్మన్ ప్రసాద్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా బొల్లారంలోని అర్బన్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ స్కూల్ యాజమాన్యంతో కలిసి పాఠశాలకు 4 కంప్యూటర్లు, అదేవిధంగా ఒక సంవత్సరం కాల పరిమితికి చెందిన ఇంటర్నెట్ సబ్స్క్రిప్షన్ అందజేశారు. అనంతరం యాజమాన్యం ప్రసాద్ రెడ్డి, సతీష్ కుమార్ మాట్లాడుతూ... ప్రైవేటు విద్యార్థులకు దీటుగా డిజిటల్ విద్యలో ప్రభుత్వ విద్యార్థులు సైతం రాణించాలనే ఉద్దేశంతో కంప్యూటర్లను అందజేయడం జరిగిందన్నారు. పేద విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని డిజిటల్ విద్యలో నైపుణ్యాలను అందిపుచ్చుకోవాలన్నారు. ఈ సందర్భంగా పాఠశాలకు సహకరిస్తున్న జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్ యాజమాన్యాన్ని హెచ్ఎం బాల నరసింహారెడ్డి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. వారి సహకారాన్ని ప్రశంసిస్తూ ఘనంగా సన్మానిచారు. స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ కార్యక్రమానికి చేపట్టడం గొప్ప విషయమని హెచ్ఎం బాల నర్సింహారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ స్మిత భోగరాజు, ప్రిన్సిపల్ దాక్షాయని, ఉపాధ్యాయులు సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు


**రేగోడు మేజర్ న్యూస్:**



స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలను శుక్రవారం రేగోడు మండలంలో అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రభుత్వ,వివిధ పార్టీల కార్యాలయాల వద్ద త్రివర్ణ పథకాన్ని ఆవిష్కరించారు. అనంతరం తహసిల్దార్ దత్త రెడ్డి ,ప్రజా ప్రతినిధుల చేతులమీదుగా విద్యార్థులకు నోటుబుక్కులు,పెన్నులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సీతారావమ్మ, ఎస్సై పోచయ్య, గిర్ధవార్లు ఫేరోజ్,విజయలక్ష్మి ,డాక్టర్లు వికాస్,శ్వేత, మాడల్ పాఠశాల ప్రిన్సిపాల్ ప్రవీణ, కేజీబీవీ ప్రత్యేక అధికారిని స్వయంప్రభ, నాయకులు మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు చోటు మియా, మాజీ ఎంపిటిసిలు మన్నే నరేందర్, గోల్ల నర్సింలు,అనిత రామ గౌడ్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ రాధా కిషన్, శంకరప్ప,మల్లికార్జున్, ఏఎంసీ డైరెక్టర్లు కల్లేటి శ్రీధర్ గుప్తా,ఫాజిల్, డీలర్ల సంఘం అధ్యక్షులు ప్రభాకర్,మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## చెరువును పరిశీలించిన తహసిల్దార్ దత్త రెడ్డి

**రేగోడు మేజర్ న్యూస్:**



వర్షాల కారణంగా కొండాపురం- జగిర్యాల చెరువుల అలుగు పొంగిపొర్లుతుందని సమాచారం తెలుసుకున్న తాహసిల్దార్ దత్త రెడ్డి, గిర్దావార్ లు ఫెరోజ్ విజయలక్ష్మిలతో కలిసి శుక్రవారం చెరువును పరిశీలించారు. తహసిల్దార్ మాట్లాడుతూ చెరువు నుండి నీళ్లు పొంగిపొర్లుతుండడంతో రోడ్డుపై ప్రయాణికులు జాగ్రత్తగా రోడ్డు దాటాలని వరద ఉధృతి ఎక్కువైతే ఎక్కడి వాళ్ళు అక్కడే ఉండాలని వరద ఉధృతి తగ్గిన తర్వాత రోడ్డు దాటాలని తహసిల్దార్ సూచించారు.

# నాడు లేని యూరియా కొరత నేడేలా?

**దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి..**

**దుబ్బాక మేజర్ న్యూస్:**



కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో యూరియ కొరత ఎందుకు ఏర్పడుతుందని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. అయన మాట్లాడుతూ ఈ దుబ్బాక నియోజక వర్గంలో కెసిఆర్ హయాంలో లేని యూరియ కొరత నేడు ప్రభుత్వ అసమర్ధత తోనే వొస్తుందని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన పేర్కొన్నారు. అక్బర్ పేట లోని గ్రోమోర్ కేంద్రం వద్ద యూరియా కోసం బారులు తీరిన రైతులతో ఆయన మాట్లాడారు. యూరియ లేకపోవడం తో పంట చేల ఎదుగుదల ఆగిపోయిందని కెసిఆర్ హయాంలో యూరియ కొరత లేదని కాంగ్రెస్ హయాంలో గోస పడుతున్నామని రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ యూరియా కోసం రైతులు గోస పడుతున్నా ప్రభుత్వం కు చీమ కుట్టినట్లు కూడా లేదన్నారు. రైతుకు బస్తా యూరియా కూడా ఇవ్వడం లేదని, ఇదేనా మార్పు అని ఆయన ప్రశ్నించారు. ఆధార్ కార్డు, పాస్ బుక్ లతో గంటల తరబడి నిలబడుతున్న రైతులకు ఓటిపీ పేర ఇబ్బందులు పెడుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్ల లో కెసిఆర్ హయాంలో ఎరువులు, విత్తనాలకు ఇబ్బంది లేదని, ప్రతి మండలానికి పుష్కలంగా అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ఎరువుల కొరత తీర్చని పక్షం లో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు.

## విద్యార్థులకు టై బెల్టులు పంపిణీ

**రేగోడు మేజర్ న్యూస్:**

స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం రేగోడు మండలంలోని మర్పల్లి,చౌదర్ పల్లి, జగిర్యాల, పోచారం,తిమ్మాపూర్ ప్రభుత్వ పాఠశాలలలో దాత యువ నాయకులు చేన్నయ్య గారి చక్రపాణి విద్యార్థులకు టై, బెల్టులు ఉచితంగా పంపిణీ చేశారు. దాత మాట్లాడుతూ ఇలాంటి సేవ చేసే అవకాశం వచ్చినందుకు సంతోషంగా ఉందని భవిష్యత్తులో ఇలాంటి అవకాశాలు వచ్చిన నేను ముందుంటానని దాత పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుప్రియ,ఆదిత్య,మాజీ ఏఎంసి డైరెక్టర్ భూమ్ రెడ్డి,అంజయ్య,గోపాల్, నర్సింలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## 79 వ స్వాతంత్ర్య వేడుకలు....

**చేర్యాల/మేజర్ న్యూస్....**



చేర్యాల మండల కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాలలో పాఠశాల ప్రిన్సిపాల్ జి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం 79 వ స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటుచేసిన జాతీయ జెండాను ప్రిన్సిపాల్ సంతోష్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా విద్యార్థులు భారత స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలతో నృత్యా ప్రదర్శన

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**మేజర్ న్యూస్, నంగునూరు: -**
నంగునూరు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో శుక్రవారం 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామ పంచాయతీల వద్ద ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు జెండాను ఆవిష్కరి ంచారు.కుల సంఘాలు, వివిధ రకాల యూనియన్,పార్టీల వద్ద అధ్యక్షులు జాతీయ జెండాను ఎగురవేశారు. నంగునూరు మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ పంచాయతి కార్యదర్శి వి.చంద్రకళ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టీ .రామస్వామి గౌడ్ , బాబు జగ్జీవన్ రాం విగ్రహం వద్ద దేవులపల్లి రాజమౌళి,గ్రంథాలయం వద్ద లైబ్రేరియన్ ఉమాపతి, మండల వనరుల కేంద్రంలో ఎంఈఓ తగిరెడ్డి దేశిరెడ్డి, ప్రాథమిక సహకార సంఘం వద్ద సొసైటీ చైర్మన్ కోల రమేశ్ గౌడ్,తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బీఆర్ఎస్ గ్రామ, మండల అధ్యక్షుడు వుల్లి మల్లయ్య యాదవ్,ఆనగోని లింగం గౌడ్,తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ జి.సరిత, మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఎంపీడీఓ వేణుగోపాల్ జాతీయ జెండాను ఎగురవేశారు. ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు జాతీయ నాయకుల వేషధారణ చేసి ర్యాలీ నిర్వహించారు.వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో సూపరిం టెండెంట్ ప్రభాకర్ రావు,మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాగుల సారయ్య, మాజీ సర్పంచ్ దేవులపల్లి యాదగిరి,రైతు బంధు సమితి మాజీ అధ్యక్షుడు బద్దిపడగ కిష్టారెడ్డి,వివిధ పార్టీల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వాడవాడలా రెప రెప లాడిన త్రివర్ణ పతాకం

**దుబ్బాక మేజర్ న్యూస్:**



79వ భారత స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా దుబ్బాక మండల పరిధిలోని దుబ్బాక తో పాటు వివిధ గ్రామాలలో 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగ ఫలిత మే మనకు స్వాతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నామని అన్నారు. వారి ఆశయాలు కొనసాగిస్తూ అడుగు జాడల్లో నడుసుకోవాలని తెలిపారు. తాజా మాజీ ప్రజాప్రతినిధులు వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పదవికి రాజీనామా



మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు అవుసుల భవాని జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్ష పదవికి పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసినట్లు తెలిపారు.. శుక్రవారం సాయంత్రం ఆమె తన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.. జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఎన్నికైన అప్పటినుండి పార్టీ తనకు సరైన గుర్తింపు ఇవ్వడం లేదని పార్టీ నిర్వహించే కార్యక్రమాలకు సమాచారం ఇవ్వకపోవడం తోపాటు తనపై వివక్ష చూపినట్లు ఆమె పేర్కొన్నారు ఎన్నికలకు ముందు ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఎంపీ సురేష్ శెట్కార్ గెలుపు కోసం ఒక మహిళగా ప్రతి ఇంటింటికి వెళ్లి బొట్టు పెట్టి ఓట్లు అడిగానని వారి గెలుపు కోసం ఎంతగానో కృషి చేశారన్నారు అన్ని పథకాలు మహిళలకు ఇస్తున్నామన్న కాంగ్రెస్ పార్టీలో మహిళల పట్ల వివక్ష చూపుతున్నారని పేర్కొన్నారు.. తన రాజీనామా పత్రాన్ని పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు మొగిలి సునీత కు. ఫ్యాక్స్ ద్వారా పంపుతున్నట్లు తెలిపారు..

## స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ :**



భారతీయ జనతా పార్టీ మండల శాఖ తరుపున వెల్టూరు గ్రామంలో స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని జాతీయ పతకాన్ని ఎగురవేయడం జరిగింది. మండల అధ్యక్షులు కర్ణం ఆదిత్య మాట్లాడుతూ మండల ప్రజలకు 79వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తు ప్రతి సంవత్సరం ఆగస్టు 15న జాతీయ జెండా ఎగురవేసి, స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన వీరులకు నివాళులు అర్పిస్తున్నాం. భారత స్వాతంత్ర పోరాటం ఒక అలుపెరగని పోరాటం, ఎందరో త్యాగాలకు ప్రతీక. సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్, సుఖ్‌దేవ్, రాజ్ గురు వంటి ఎందరో యోధులు వారి ప్రాణాలు పణంగా పెట్టి స్వాతంత్రాన్ని సాధించి పెట్టారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు నామ హరీష్, భరత్ యాదవ్, నాయకులు శ్రీకాంత్, జగన్నాథ్ రెడ్డి, నాగరాజు, సుభాష్, ప్రసాద్, ప్రశాంత్, కాశినాథ్, దుర్గరాజ్, శ్రీకాంత్, నితీష్, మధు, రామకృష్ణ, ప్రశాంత్ మరియు కార్యకర్తలు, పార్టీ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మనస్తాపంతో మహిళ ఆత్మహత్య...

**మెదక్ మేజర్ న్యూస్**

మనస్తాపం చెందిన ఓ మహిళ పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని అమ్రియా తండాలో శుక్రవారం చోటు చేసుకుంది.ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం మేరకు ...అమ్రియాతండాకు చెందిన లునావత్ లక్ష్మి(40) భర్త గోపాల్ తో కలిసి కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నారు.గత కొన్ని రోజులుగా సంసార విషయంలో భార్యాభర్తల మధ్య చిన్నపాటి గొడవలు చోటు చేసుకుంటున్నాయి.ఈ క్రమంలో మనస్తాపం చెందిన లక్ష్మి గురువారం ఉదయం ఇంటి వద్ద పురుగు మందు సేవించింది.దీంతో కుటుంబీకులు వెంటనే గమనించి చికిత్స నిమిత్తం మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించారు.అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందింది.మృతురాలి తండ్రి లాల్ సింగ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

## సౌజన్యకు ఉత్తమ డాక్టర్ గా అవార్డు

**అందోల్ మేజర్ న్యూస్ :**

స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా సంగారెడ్డి కలెక్టరేట్ లో శుక్రవారం నిర్వహించిన 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జోగిపేట పట్టణంలోని వంద పడకల ఆసుపత్రిలో సూపర్డెంట్ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ సౌజన్యకు ఉత్తమ డాక్టర్ గా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ బహుమతులను ప్రధానం చేసింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అవార్డుతో బాధ్యత మరింత పెరిగిందని, వైద్య సేవలో చేసిన సేవలను ఉద్యోగంలో గుర్తింపునిస్తాయని ఆమె అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.



## రక్తదాన శిబిరంలో పాల్గొన్న మాజీ జడ్పిటిసి కొలన్ బాల్ రెడ్డి

**జిన్నారం మేజర్ న్యూస్:**



శివంపేట మాజీ జెడ్పిటిసి దివంగత లక్ష్మారెడ్డి వర్ధంతి దినోత్సవ సందర్భంగా ఆయన చిత్రపటానికి నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి తో కలిసి జిన్నారం మాజీ జెడ్పటిసి బాల్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు. అనంతరం జడ్పిటిసి గా లక్ష్మారెడ్డి చేసిన సేవలను ఈ సందర్భంగా నాయకులు కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు సాయికిరణ్ రెడ్డి, బీరప్ప యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
మెదక్ సంగారెడ్డి సిద్దిపేట
శనివారం 16 ఆగష్టు 2025

# గ్రామ గ్రామాన రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

**అందోల్ మేజర్ న్యూస్:**



79వ స్వాతంత్ర వేడుకలను పురస్కరించుకొని అందోల్ మండలంలోని గ్రామ గ్రామాలలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామ గ్రామాలలో జాతీయ జెండా ఎగురవేశారు అందోల్ ఆర్డీవో కార్యాలయంలో ఆర్డిఓ పాండు. అందోల్ తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ మధుకర్ రెడ్డి, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ రవీందర్ మున్సఫీ కోర్టులో కోర్టు జడ్జి మహమ్మద్ అసదుల్లా షరీఫ్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ అధ్యక్షులు శివరాజ్, డాకూరి వెంకటేష్ టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్, బిజెపి పార్టీ కార్యాలయంలో అధ్యక్షులు మహేష్ కర్ పావని, జోగిపేట ముదిరాజ్ సంఘం కార్యాలయంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పట్లూరి శివశేఖర్, పోలీస్ స్టేషన్లో ఎస్సై పాండు, ఏరియా హాస్పిటల్ లో సూపరిండెంట్ డాక్టర్ సౌజన్య, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రాజేష్ కుమార్, ట్రాన్స్కో కార్యాలయంలో డి ఈ శ్రీనివాసు, వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో చైర్మన్ జగన్ మోహన్ రెడ్డి, అగ్రికల్చరల్ కార్యాలయంలో ఏడిఏ రమాదేవి, అయ ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, అందోల్ జోగిపేట డబుల్ బెడ్ రూమ్లలో మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్, జోగిపేట డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్, చేనేత సహకార సంఘంలో సంఘం చైర్మన్ వర్కుల అశోక్ జాతీయ జెండాలను ఎగుర వేసి, జాతీయ గీతాన్ని ఆలకించారు.

# ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు

**నిజాంపేట్ మేజర్ న్యూస్**



నిజాంపేట్ మండల్ బాచేపల్లి గ్రామంలో 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా శుక్రవారం గ్రామ సచివాలయంలో మొదలుకొని జడ్పిహెచ్ఎస్ పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాల లిటిల్ ఫ్లవర్ స్కూల్ లో సొసైటీ కార్యాలయం వద్ద ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించి గ్రామ ప్రజలకు ప్రతి ఒక్కరికి స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు అనంతరం పలు పాఠశాల యొక్క విద్యార్థులు మరియు విద్యార్థినిలు నృత్య ప్రదర్శనను ప్రదర్శించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ రమేష్ పిఎసిఎస్ చైర్మన్ సంగారెడ్డి యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి శ్రీకాంత్ మాజీ సర్పంచ్ సంగయ్య అవుటి పెంటయ్య గోపాల్ మేస్త్రి ఉప సర్పంచ్ సాయిలు గంజాయి పోచయ్య చిలముల బాలింగయ్య అవుటి సంగమేష్ గంజాయి సాయిలు బొంబాయి రమేష్ పూట్టి సాయిలు చాకలి సాయి చరణ్ యువకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**రాయికోడ్ , సూర్య మేజర్ న్యూ**

మండలంలోని మాటూరు గ్రామంలో శుక్రవారం నాడు 79 వ స్వతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ నిర్మలమ్మ హెల్పర్ తుల్జమ్మ మాటూరు గ్రామ పెద్దలు చిన్నలు మరియు అందరూ పాల్గొన్నారు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.దేశ స్వాతంత్ర్యం కోసం త్యాగాలు చేసిన అమరవీరులను, ఉద్యమకారుల పోరాటాలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.

# జాతీయస్థాయిలో ప్రదర్శన ఎంపిక

## అభినందించిన మంత్రి, కలెక్టర్, ఎమ్మెల్యే



**పాపన్నపేట మేజర్ న్యూస్:**

నాగుసాని పల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు సంజన,రాయగిరి,ఉదయ్ కిరణ్ ల ప్రాజెక్ట్ ఉష్ణోగ్రత సర్దుబాటు గల ఆటోమేటిక్ వాటర్ హీటర్ స్కూల్ ఇన్నోవేషన్ మారతాన్ లో జాతీయ స్థాయిలో ఎంపిక కావడం వలన,ఈరోజు కలెక్టరేట్ లో నిర్వహించిన 79 వ స్వాత్రంత్ర వేడుకలలో ప్రదర్శించడం జరిగింది. మంత్రి వివేక్ స్వామి గారు మెదక్ శాసనసభ్యులు మైన%శీ%పల్లి రోహిత్ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ , జిల్లా విద్యా శాఖ అధికారి రాధాకిషన్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి,అకాడమిక్ మానిటరింగ్ అధికారి సుదర్శనం మూర్తి ,తదితరులు ప్రాజెక్ట్ ని తిలకించి విద్యార్థులను,గైడ్ టీచర్ అశోక్ కుమార్ ని అభినందించారు.

# “79 వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండలంలోని మాటూర్ గ్రామంలో

గ్రామ పంచాయతీ కార్యదర్శి బి జావేద్ పాషా జాతీయ పతాకం ను ఏగురవేశారు ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ పెద్దలు సంగాన్న పటేల్ సిద్ధన్న పటేల్ లింగరాజు బేగారీ పీరయ్య మహమ్మద్ మన్సూర్ పటేల్ లింగంపల్లి శంకరయ్య మాజీ ఎంపీటీసీ లింగంపల్లి చంద్రయా మెట్ బి బి తిపన్న కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మక్సూద్ పటేల్ మాజీ సర్పంచ్ పి ప్రవీణ్ గారు సిహెచ్ రాజు కె . మొగులయ ముషారఫ్ హెచ్ శివకుమార్ కే చంద్రాయా బసప్ప రమేష్ రాజేందర్ ప్రసాద్ కృష్ణ మరియు అంగన్వాడీ టీచర్ నిర్మలమ్మ హెల్పర్ తుల్జమ్మ హెచ్ జ్యోతి రోజమ్మ సుశీలమ్మ యువజన సంఘాల నాయకులు గ్రామ ప్రజలు అందరూ కలిసి విజయవంతం చేసినారు

# గ్రామ గ్రామాన రెపరెపలాడిన మువ్వన్నెల జెండా.

**వట్పల్లి ,సూర్య మేజర్ న్యూస్.**

వట్పల్లి మండలంలోని ప్రతి గ్రామంలో ,ప్రభుత్వ కార్యాలయాలలో ,ఇంటింటా 79 వ స్వాతంత్ర దినోత్సవం ను ఎంతో ఘనంగా జరుపుకున్నారు. స్వాతంత్ర సమరయోధులను స్మరించుకున్నారు. జాతిపిత గాంధీ తాత ,సుభాష్ చంద్రబోస్, వల్లభ భాయి పాటిల్ ,చాచా నెహ్రూ మొదలగు నాయకులు, వారు చేసిన త్యాగాలను గుర్తు చేసుకున్నారు. వివిధ పాఠశాల విద్యార్థులు ,భారత మాతాకిజై, అనే నినాదాలు చేసుకుంటూ, దేశభక్తి గేయాలు పాడుతూ ,ఎంతో సంబరపడ్డారు .ఈ కార్యక్రమంలో అధికారులు. అనధికారులు. నాయకులు ,ప్రజలు, విద్యార్థిని విద్యార్థులు ,అందరూ పాల్గొన్నారు.



# శ్రీనివాస్‌కు ‘ఉత్తమ ఎంప్లాయ్ అవార్డు

**కొండాపూర్ మేజర్ న్యూస్**



79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో కొండాపూర్ మండలంలో పనిచేస్తున్న డిఆర్డిఏ టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాస్‌కు ఉత్తమ ఎంప్లాయ్ అవార్డు లభించింది. ఈ అవార్డును ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ కలెక్టర్ ప్రావిణ్య. టి జి ఐ ఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి. చేతుల మీదుగా స్వీకరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూతాను చేసిన సేవను గుర్తించి గౌరవించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరింత బాధ్యతతో ప్రజలకు సేవలు చేసే అవకాశం లభించింది అన్నారు

# 79 వ ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

తూప్రాన్ డివిజన్ కేంద్రంలోని 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు, రెవెన్యూ డివిజన్ కార్యాలయం వద్ద ఆర్డివో జై చంద్ర రెడ్డి, పోలీస్ సబ్ డివిజన్ కార్యాలయం వద్ద డిఎస్పి నరేందర్ గౌడ్, సర్కిల్ కార్యాలయం వద్ద సీఐ రంగ కృష్ణ, తాసిల్దార్ కార్యాలయం వద్ద చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీడీవో కార్యాలయంలో వద్ద సతీష్, మున్సిపల్ కార్యాలయంలో వద్ద మేనేజర్ శ్రీకాంత్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం వద్ద చైర్మన్ మెట్టు బాలకృష్ణారెడ్డి, ఉద్యోగాల సంఘం కార్యాలయం వద్ద మల్లారెడ్డి, 13వ వార్డు లో చెలిమెల సత్యనారాయణ, కుల సంఘాల కార్యాలయం వద్ద సంఘాల నాయకులు జాతీయ జెండాను ఎగర వేశారు,



# ఉత్తమ ఉద్యోగిగా అవార్డు అందుకున్న చేగుంట తహసిల్దార్



మేజర్ న్యూస్ 79 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలో ఉత్తమ ఉద్యోగిగా చేగుంట తహసిల్దార్ శ్రీకాంత్ అవార్డు, ప్రశంసా పత్రాన్ని శుక్రవారం అందుకున్నారు. చేగుంటలో తహసిల్దారుగా పనిచేస్తున్న శ్రీకాంత్ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనిచేస్తూ,తన కార్యాలయ సిబ్బందిని కూడా అలాగే పని చేయిస్తున్నారు. పేద ప్రజలకు ప్రభుత్వ పథకాలతో పాటు,తహసిల్దార్ కార్యాలయంలో అందే సేవలను ఉచితంగా ప్రజలకు అందించడంలో ముందు వరసలో ఉన్నారు. జిల్లాలో ని మండలాలలో శ్రీకాంత్ సేవలను గుర్తించి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఉత్తమ ప్రజా సేవకుడిగా గుర్తించడం అభినందనీయం. ఈ మేరకు స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర మంత్రి వివేక్ రామస్వామి చేతుల మీదుగా ఆయన మెదక్ లోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అవార్డును అందుకున్నారు. అవార్డు పొందిన సందర్భంగా చేగుంట మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి ముదాం శ్రీనివాస్, చేగుంట కో-ఆపరేటివ్ చైర్మన్ బాబులు తదితరులు అభినందనలు తెలిపారు.

# చేగుంట మండలంలో 79 స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**మేజర్ న్యూస్ ::చేగుంట :**



చేగుంట మండలంలో భారత దేశ 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు పండుగల ఘనంగా జరిగాయి. మండలంలోని గ్రామాలలో ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలపై మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. తాసిల్దార్ కార్యాలయం పై తహసిల్దార్ శ్రీకాంత్, మండల ప్రజా పరిషత్ పై మండల అభివృద్ధి అధికారి చిన్నారెడ్డి, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై చైతన్య రెడ్డి, మండల విద్యా వనరుల కేంద్రంపై మండల విద్యాధికారి నీరజ,మండల రైతు వేదికపై వద్ద ఏ.ఈ.ఓ మాధవి, చేగుంట గ్రామ పంచాయతీ కార్యాలయం పై ఎంపీడీవో చిన్నారెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద ప్రధానోపాధ్యాయురాలు నీరజ జాతీయ పతాకాలను ఎగురవేశారు.

# ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**సంగారెడ్డి మేజర్ న్యూస్.**

సంగారెడ్డి లోని సాహితీ హాస్పిటల్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ సాహితీ రాము జెండా ఆవిష్కరించి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది పుర ప్రముఖులు పాల్గొని జాతీయగీతం ఆలపించారు.

# ప్రతి పాఠశాల గడపకు సైన్స్ ల్యాబ్ ఆన్ వీల్స్



**సంగారెడ్డి మేజర్ న్యూస్.**

శాస్త్ర ప్రయోగాల కోసం అవసరమైన పరికరాలు, నమూనాలు, ల్యాబ్ సౌకర్యాలను అమర్చిన ప్రత్యేక వాహనం ప్రతి పాఠశాల వద్దకు నేరుగా వెళ్లి విద్యార్థులకు అక్కడికక్కడే శాస్త్ర ప్రయోగాలను చేయించే సౌకర్యం కల్పించడం తో జిల్లా విద్యా చరిత్రలో ఒక కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టబడిందని మంత్రి అన్నారు శుక్రవారం సంగారెడ్డి జిల్లాలో సంచార విజ్ఞాన ప్రయోగశాల ను తెలంగాణ రాష్ట్ర ఆరోగ్యశాఖ, సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... జిల్లా విద్యా చరిత్రలో ఒక కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టబడింది. విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించి, సృజనాత్మకతను వెలికితీయడానికి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని నేరుగా పాఠశాల గడపకు తీసుకెళ్లే సైన్స్ ల్యాబ్ ఆన్ వీల్స్ ని ప్రారంభించడం జరిగిందన్నారు.

జిల్లాలోని మారుమూల పాఠశాలల్లో అన్ని రకాల సైన్స్ పరికరాలు అన్ని పాఠశాలలో లభ్యం కాకపోవచ్చు కావున విద్యార్థులు పరిశోధన చేయడానికి అనువుగా ఉండడానికి వీలుగా మొబైల్ సైన్స్ ల్యాబ్ అన్ని పాఠశాలలకు వెళుతూ, అందరు విద్యార్థులకు శాస్త్రీయ దృక్పథాన్ని కలిగించడానికి పరిశీలన, ప్రయోగాలు చేయడానికి అనుగుణంగా మొబైల్ సైన్స్ ల్యాబ్ ఏర్పాటు చేయడం జరిగినది. దీని ద్వారా జిల్లాలోని వెనుకబడిన మారుమూల ప్రాంతాల విద్యార్థులకు కూడా ప్రయోజనం కలుగుతున్నది. డీఎంఎఫ్టీ (డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్ ట్రస్ట్) ప్రత్యేక నిధుల కింద రూ.19 లక్షలు కేటాయించి ఈ వాహనం రూపుదిద్దుకుందన్నారు. ఈ ప్రత్యేక వాహనంలో భౌతిక శాస్త్రం (50), రసాయన శాస్త్రం (30), జీవ శాస్త్రం (70), గణిత శాస్త్రం (60), సామాజిక శాస్త్రం (50) వంటి విభాగాల్లో మొత్తం 250కు పైగా ప్రయోగాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ప్రతి విద్యార్థి ఏదైనా అంశాన్ని చూస్తూ, చేస్తూ నేర్చుకున్నచో ఎక్కువ రోజులు గుర్తుండే అవకాశం ఉంది .అదేవిధంగా తను నేర్చుకున్న ప్రతి అంశాన్ని నిజ జీవితానికి అనుసంధానం చేస్తూ, విద్యార్థులకు నాణ్యమైన విలువలతో కూడిన విద్యను అందించడం, ప్రభుత్వ పాఠశాలలను ఇంకా బలోపేతం చేయడం ఉద్దేశంతో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ వాహనం జిల్లాలో గల అన్ని ప్రభుత్వ పాఠశాలలో ప్రతిరోజు ఒక్కొక్క పాఠశాలకు వెళ్లి ఉదయం నుండి సాయంత్రం వరకు అక్కడే ఉంటూ విషయ నిపుణులతో విద్యార్థులు తో హ్యాండ్స్ ఆన్ ఎక్స్పీరియన్స్ (Hands on Experience%) కలిగిస్తూ, వారి పరిసరాల్లో ఉన్న వస్తువులతో వీలైనన్నీ ప్రయోగాలను చేయించడమే ఈ మొబైల్ సైన్స్ ల్యాబ్ యొక్క ఉద్దేశమన్నారు. ఇక మారుమూల ప్రాంతాల బడులకు కూడా నేరుగా ల్యాబ్ సౌకర్యాలు అందుతాయి. శాస్త్ర బోధనలో సరికొత్త మలుపు తిరిగేలా ఉపాధ్యాయులు దీన్ని వినియోగించుకోనున్నారు. జిల్లాలోని 239 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు చెందిన 55,000 మంది విద్యార్థులు , 2,500 మంది ఉపాధ్యాయులు ఈ మొబైల్ ల్యాబ్ ద్వారా నేరుగా ప్రయోజనం పొందనున్నారు. లిఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య మాట్లాడుతూ. లి .. విద్యార్థుల్లో దాగి ఉన్న శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడం కోసం ప్రయోగాలు ఎంతగానో దోహద పడతాయన్నారు. విద్యార్థులకు నాణ్యమైన సైన్స్ బోధన అందించాలనే దూరదృష్టి ఈ కార్యక్రమానికి ప్రేరణ జరిగిందని తెలిపారు. సైన్స్ విప్లవానికం మార్గదర్శకం అవుతుందని అన్నారు .ఈ కార్యక్రమంలో డీఈవో వెంకటేశ్వర్లు, జిల్లా సైన్స్ అధికారి సిద్ధారెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# స్వతంత్ర సమరయోధుల స్ఫూర్తితో ఉద్యోగులు పనిచేయాలి: జిల్లా కలెక్టర్ పి . ప్రావిణ్య.

**సంగారెడ్డి కలెక్టరేట్ మేజర్ న్యూస్.**

స్వాతంత్ర సమరయోధుల త్యాగ ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ స్వతంత్రాలని జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య అన్నారు. సంగారెడ్డి కలెక్టరేట్లో 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్ , మాధురి లతో కలిసి స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టరేట్లో జాతీయ పతాకాన్ని జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్లోని ఉద్యోగులను నిర్దేశించి కలెక్టర్ మాట్లాడారు. స్వాతంత్ర సమరయోధుల స్ఫూర్తితో ఉద్యోగులు తమ విధి నిర్వహణలో అంకితభావాన్ని ప్రదర్శించాలన్నారు. ప్రభుత్వ కార్యక్రమాల విజయవంతం కోసం ప్రతి ఉద్యోగి పని చేయాలన్నారు. ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు, భూభారతి, తదితర కార్యక్రమాల విజయవంతం అధికారులు సిబ్బంది సమన్వయంతో ముందుకు వెళ్లాలి అన్నారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరంలో జిల్లాలో మెరుగైన ఫలితాల సాధన కోసం అధికారులు సిబ్బంది పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

